రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 14, 2014

# సుప్రీం కోర్టు, ఎన్నికల సంఘము, పత్రికలు ప్రసారాలను ఎందుకు నిందించడం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

గడచిన ఇరవైనాలుగు గంటలలో నేను విన్న రెండు ముఖమైన వ్యాఖ్యలు నన్ను చాల బాధించాయి. లండన్ లో మన విదేశాంగ మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షిద్ గారు ప్రసంగిస్తూ సుప్రీంకోర్టు మరియు ఎన్నికల సంఘము వారి పరిధిని దాటి ప్రవర్తిస్తున్నాయి అని అన్నారు. కొద్దిమంది ప్రజాప్రతినిధులు కానివారు మన దేశము యొక్క ప్రజాతంత్రన్ని శాశించలేరు, ఎందుకంటే ప్రజా ప్రతినిధులు మాత్రమే ప్రజల యొక్క మనోభావాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ వాదన పూర్తిగా ఆధారము లేనిది, తప్పుద్రోవ పట్టించేదిగాను వుంది.

భారత రాజ్యాంగంలో వివిధ అధికారాల గురించి చాల స్పష్టంగా చెప్పబడివున్నది. చట్టాన్ని పరిశీలించే బాధ్యత కోర్టులకు వుంది. మన చట్ట సభలు ఆమోదించిన ఏ చట్టాన్నయినా రాజ్యాంగపరంగా వాటి చెల్లుబాటును విచారించే అధికారం కోర్టులకు ఉన్నది. ప్రభుత్వ అధికారుల కార్య కలాపాలను కూడా కోర్టు పరిశీలిస్తుంది. చట్ట పరిధి నిర్ణయం కోర్టులదే. సాధారణముగా, కోర్టులు వాటి సొంత తెలివికి బదులుగా ప్రభుత్వ యంత్రాంగ తెలివిని వాడవు. విధానాలను తయారు చేయడమే ప్రభుత్వ యంత్రాంగము పని. చట్టాలను తయారు చేయడము చట్ట సభల యొక్క పని. వారి కార్య కలాపాలను పర్యవేక్షిస్తూ వారి పరిధిలో నుంచి బయటకు వచ్చి నప్పుడు వారిని ఖండించడము కూడా కోర్టు బాధ్యతే. చట్ట ప్రకారము నడుచుకోమని ప్రభుత్వ యంత్రాంగానికి కోర్టు ఆదేశాలు ఇవ్వవచ్చు. ప్రభుత్వ యంత్రాంగము ఒక నిర్ణయం తీసుకునెందుకు సరైన

కారణాలు ఉన్నాయా అని కోర్టు పరిశీలించ వచ్చు. ప్రతి నిర్ణయానికి సరైన కారణం చూపాలి. కారణాలు ఉన్నాయి అని ఊహించకుండా, కారణాలను భద్రం చేయాలి. న్యాయం మరియు చట్టము యొక్క అర్థము తెలుసుకొనేటప్పుడు కోర్టు రాజ్యాంగ పరమైన మరియు అర్ధవహితమైన ప్రమాణాలను సూచించవచ్చు. మనము దానిని న్యాయమూర్తిగారి చట్టము అని మనము అనవచ్చు. ఒక్కోకప్పుడు సుప్రీం కోర్టు ప్రభుత్వ యంత్రాంగానికి నిభందనలు/ నిర్దేశాలు/ మార్గదర్శకాలు నిర్దేశిస్తుంది అన్న విషయము వాస్తవమే. ఇటీవలి సంవత్సరాలలో కొన్ని తీర్పులవలన అధికార పరుదులు మొత్తము నాశనము అయ్యినవి. కాని ఇవి అన్నీ మినహాయింపులు మాత్రమే. కొన్ని అనుచితాలు కూడా జరగవచ్చు. భారత న్యాయ వ్యవస్థ వ్యవహారాల ప్రక్రియపై నిర్దుష్ఠ సూచనలేమీ లేవు.

భారత ఎన్నికల సంఘం ఎన్నో సంవత్సరాలనుంచి పరిణితి చెందుతూ ఉన్నది. స్వేచ్ఛ మరియు సరైన పద్ధతిలో ఎన్నికలు జరగడానికి ఈ సంస్థయే కారణము. దాని పనిని అది సక్రమంగానే చేస్తున్నది. స్వేచ్ఛ మరియు సక్రమముగా ఎన్నికలు జరగడము మన న్యాయ వ్యవస్థ స్వతంత్రముగా ఉండడమే మన దేశపు ప్రజాస్వామ్యం సక్రమముగా నడవడానికి కారణము. అలాగే మీడియా స్వేచ్ఛ, సజీవమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మన ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడేందుకు దోహద పడ్డాయి. ఎన్నికల ప్రవర్తన నియమావళికి ఇంతకిమునపు చట్టభధ్రత లేదు. ఇప్పుడు రాజ్యాంగములో ఉన్న 324వ ఆర్టికల్ ప్రకారము దానికి ఇప్పుడు చట్ట భద్రత ఉన్నది. 2002లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారము దానికి ఇప్పుడు చట్టభద్రత లభించినది. ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి ప్రభుత్వాలు చాల అసౌకర్యముగా భావించినప్పటికీ, మన దేశ ఎన్నికలు స్వేచ్ఛగా మరియు స్వతంత్రముగా జరిగేందుకు ఒక సమతూల్యమైన ప్రణాళికగా దోహదపడుతున్నది. ఒక విదేశములో, మన ప్రభుత్వం యొక్క సీనియర్ మంత్రి ఈ సంస్థల గురించి విమర్శించడం అసాదారణము. ఈ సంస్థలే ప్రజాస్వామ్యం బలపడడానికి దోహద పడ్డాయి.

ఆవేదనకు గురిచేసిన రెండవ వ్యాఖ్య అరవింద్ కేజ్రివాల్ నుంచి వచ్చినది. నరేంద్ర మోడీ మీడియాని అంతా చేతులో పెట్టుకొని ఆడిస్తున్నాడు అని ఆరోపించారు. మీడియా అమ్ముడు పోయినది అని, తను కేంద్రములో అధికారములోకి వచ్చిన తరువాత దీనికి కారణమైన విలేఖరులంధరిని జైలులో పెట్టిస్తాను అని అన్నాడు. ఈ

వ్యాక్యాలు ప్రజలను ఇబ్బంది పెట్టుతున్నాయి అని తెలుసుకొని ఇప్పుడు అట్టువంటి వ్యాఖ్యలను చేయలేదు అని తప్పించుకొంటున్నారు.

అరవింద్ కేజ్రీవాల్ ప్రజాదరణ పొందిన వ్యక్తిగా మొదలుపెట్టాడు. ఇప్పుడు తాను ప్రజల భావోద్వేగాలను వాడుకునే మనిషిగా తయారు అయినాడు. ఎటువంటి ఆధారాలు లేకుండానే తను ఎవరిమీదైన ఎవరికి వ్యతిరేఖముగా నయినా వివాదాలను రేకెత్తించవచ్చు. ఆయనకు సత్యంపై నమ్మకం లేదు. అతను అసత్యాన్ని మరలమరలా చెప్పదాన్నే నమ్ముతారు. తను తయారుచేసిన వాస్తవాలే నిజము అని సరిపెట్టుకుంటాడు. ఆయినకి చాల చోట్లలో ప్రజాదారణ ఉండటట్టి ఆయిన సిద్ధాంత రహితముగా వ్యవహరిస్తాడు. ఆయన ప్రజల యొక్క మానసిక స్థితిని గమనించే తన విషయాన్ని ప్రస్తావిస్తాడు. అటువంటి వ్యక్తులు ప్రజాస్వామ్యానికి చాల ప్రమాదకరమైన వారు. సామాన్య భాషలో ఆయన చెప్పే సిద్ధాంతము ఏమిటంటే “మీడియాకి గుణపాఠము నేర్పాలి, ఎందుకంటే అది నిజాయితిగా లేదు. మరియు వారి నిజాయతి లోపించింది అని అనడానికి ఆదారం ఏమిటంటే మోడి ఎన్నికలలో అత్యధిక లాభము గదిస్థారని అని చెప్పడమే. తను అన్న మాటనే తను అనలేదు అని కెమరా ముఖము మీదనే చెప్పగలడు.

ఎందుకు సల్మాన్ ఖుర్షిద్ మరియు అరవింద్ కెజ్రీవాల్ లకు ప్రజాస్వామ్య సంస్థలైన న్యాయ వ్యవస్థ, పత్రికా రంగము లేక ఎన్నికల సంఘంపై కోపము? వారి విమర్శలు పక్వమైన రాజకీయానికి సంకేతాలు కావు. ఎన్నికలలో గెలుపు మరియు ఓటమి ఎన్నికల ప్రక్రియలో భాగమే. ఆఖరకు శాశ్వతంగా ఉండేది భారత దేశము మరియు దాని ప్రజాస్వామ్యమే. వ్యక్తులు కాదు. ఎన్నికలలో ఓటమి తప్పదన్న సూచనతో విసిగి పోయిన సల్మాన్ ఖుర్షిద్ మరియు అరవింద్ కేజ్రీవాల్ లు ప్రజాస్వామ్య సంస్థలన్నీ అమ్ముడు పోయాయి అని అనరాదు.

✲✲✲✲✲